ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20.02.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
2. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) అమల్లో భాగంగా నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కు వీలు కల్పిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివార్ రెడ్డి ప్రకటించారు.
3. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమంటూ భూపాలపల్లి జిల్లా కోర్టులో కేసు వేసిన రాజలింగమూర్తి హత్యపై ప్రభుత్వం విచారణ చేపట్టింది.
4. శ్రీశైలం ప్లంజ్ పూల్ వద్ద జరిగిన నష్టాన్ని పరిశీలించి అత్యవసర చర్యలు తీసుకోవాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

---------------------------

**KISHAN REDDY - SEVALAAL**

గిరిజన జాతిని చైతన్య పరిచేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంత్యుత్సవాల సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మాట్లాడుతూ...దేశ చరిత్రలో గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉందని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో.. అలాగే స్వాతంత్రోద్యమ సయమంలో ఆదివాసీలు నిర్వహించిన పాత్ర కీలకం అని వివరించారు. సంత్ సేవాలాల్ తోపాటు ఆదివాసీల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుల స్ఫూర్తితో.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. బంజారా బాషకు గుర్తింపు ఇచ్చే దిశగా కృషి చేస్తామన్నారు.

**( SHANKAR)**

-------------------

**LRS- PONGULETI**

లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ప్రక్రియ వేగవంతానికి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మార్చి 31లోపు ఎల్ఆర్ఎస్ చేయించుకునే దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అనధికారిక లేఅవుట్‌లో కేవలం 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి.. మిగిలినవి రిజిస్టర్ కాకపోతే ఆ 90 శాతం ప్లాట్ల క్రమబద్ధీకరణకు కూడా అనుమతించాలని మంత్రుల కమిటీ సమావేశంలో నిర్ణయించామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్లాట్ కొనుగోలుకు సంబంధించి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ ఉన్న వారికి కూడా 25 శాతం రాయితీ ఇస్తున్నామని వెల్లడించారు. నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**(PRESS NOTE)**

------------------------

**CMO - RAJALINGAMURTHY**

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అని జిల్లా కోర్టులో కేసు వేసిన రాజలింగమూర్తి హత్యపై తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఆరా తీసింది. ఈ హత్యకు గల కారణాలపై రాష్ట్ర నిఘా వర్గాల నుంచి సమాచారం కోరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు వివరాలు సేకరించారు. రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నిన్న తన స్వగ్రామం జంగేడు శివారు పక్కీరుగడ్డ నుండి ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదురుగా నలుగురైదుగురు గుర్తుతెలియని వ్యక్తులు మాస్కులు ధరించి ఆయన్ను చుట్టుముట్టి. ఒక్కసారిగా కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారు. స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

**( DESK)**

---------------------

**ASIFABAD - FOREST**

అడవిలో పడే నిప్పు వల్ల వన్యప్రాణులకు ముప్పు కలుగుతుందని ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ తెలిపారు. వేసవి ప్రారంభమైన నేపథ్యంలో అడవిలో నిప్పు పడకుండా తీసుకుంటున్న చర్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అడవిలో నిప్పు పడకుండా గ్రామ

స్థాయిలో ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎక్కడైనా నిప్పు పడితే సాటిలైట్ ద్వారా గుర్తించి, ఆర్పడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**(PTC)**

----------------------

**SIDDIPET – NGO,S**

మార్చి నెలాఖరులోగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని టీఎన్జిఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ తెలిపారు. నిన్న రాత్రి సిద్దిపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను నెలకు 600ల కోట్ల చొప్పున విడుదల చేయడానికి ప్రభుత్వం సంసిద్దతను వ్యక్తం చేసిందన్నారు. బకాయిపడిన 5 డీఏ లను కూడా త్వరలోనే చెల్లించడానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులందరూ పాల్గొని మంచి నాయకుణ్ణి ఎన్నుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

**(PTC)**

-------------------------

**SRISAILAM –PLUNGE POOL**

శ్రీశైలం ప్లంజ్ పూల్ వద్ద జరిగిన నష్టాన్ని పరిశీలించి అత్యవసర చర్యలు తీసుకోవాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీని తెలంగాణ కోరింది. ప్లంజ్ పూల్ వద్ద పరిస్థితి రోజు రోజుకు ఆందోళనకరంగా మారుతోందని, తక్షణ చర్యలు

తీసుకోకపోతే డ్యాంకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర ఆనకట్టల భద్రత కమిటీ చైర్మన్ హోదాలో రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) ఎన్.అనిల్‌కుమార్ ఎన్డీఎస్ఏ చైర్మన్‌కు లేఖ రాశారు. విద్యుదుత్పత్తికి, సాగు, తాగునీటికి, వరద నియంత్రణకు శ్రీశైలం రిజర్వాయర్ అత్యంత కీలకమైనదని లేఖలో పేర్కొన్నారు.

**( PRESS NOTE)**

-----------------------

**NLG - BETI BACHAO BETI PADHAO**

ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మిర్యాలగూడ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో- బేటి పడావో కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....ఆడవారి ఆరోగ్యానికి రుతుక్రమం అనేది చాలా ముఖ్యమని, వారు తీసుకొనే పౌష్టికాహారం, ఆరోగ్యం పైనే రుతుస్రావం పునరుత్పత్తి ఆధారపడి ఉంటాయని అన్నారు.

**(PTC)**

----------------------

**నీటి నాణ్యత ప్రయోగశాల**

భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో ఇటీవల సంచార నీటి నాణ్యత ప్రయోగశాలను ప్రారంభించామని, దీని ద్వారా నీటి నాణ్యతను పరిశీలించి నీరు

వ్యవసాయానికి, తాగునీటికి ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలుపుతున్నామని నిర్మల్ జిల్లా భూగర్భ జల శాఖ అధికారి శ్రీనివాస్ బాబు ఆకాశవాణికి తెలిపారు.

**------సౌండ్ బైట్----------**

**పిటిసి, నిర్మల్**

-----------------------

**మహిళా సాధికారత కేంద్రం**

పెద్దపల్లి జిల్లాలో మహిళా సాధికారత కేంద్రం పరిధిలో ఆడపిల్లలు, మహిళల కోసం వివిధ శాఖల సమన్వయంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని కో-ఆర్డినేటర్ అరుణ తెలిపారు. వివిధ కారణాల వల్ల మధ్యలో చదువు ఆపేసిన అడపిల్లలని ఓపెన్ స్కూల్ లో తిరిగి చేర్పించామని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వితంతువులకు వివిధ ఎన్జీవో ల సహాయంతో కుట్టు మెషీన్ లు అందించామని ఆకాశవాణి ప్రతినిధి సంతోష్ కుమార్ కి తెలిపారు.

**----------సౌండ్ బైట్-----------**

**పీటీసీ, పెద్దపల్లి**

---------------------------

**JNTU - WORKING DAYS**

JNTU దాని అనుబంధ కాలేజీల్లో పని దినాలను వారంలో ఐదు రోజులకు తగ్గించాలని కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సిలర్ కిషన్ కుమార్ రెడ్డి

నిర్ణయించారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ ను ఆదేశించారు. ఈ విధానంతో మెయిన్ క్యాంపస్ తో పాటు పాలేరు, మహబూబాబాద్, వనపర్తి, సిరిసిల్ల, సుల్తాన్ పూర్ కాలేజీల్లో పని చేస్తున్న సిబ్బందికి లబ్ది చేకూరనుంది. 2008కి ముందు JNTUలో 5 రోజుల పనిదినాలే ఉండేవి. వాటిని తిరిగి పునరుద్దరిస్తున్నారు.

**( PRESS NOTE)**

------------------------

**RAJANNA – MAKHDOOM AWARD**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, బహుభాషా కోవిదుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ ఈ ఏడాది ' మగ్దూం మొహినుద్దీన్' జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. సాహిత్య ప్రక్రియల్లో నలిమెల 25 గ్రంథాలు వెలువరించి తెలంగాణ భాషపై విలువైన గ్రంథాల రచించారు.

**(PTC)**

---------------------